క్లుప్తంగా

జేపీఎస్‌ల క్రమబద్ధీకరణపై విచారణ



చివ్వెంలలో విచారణ జరుపుతున్న అడిషనల్ కలెక్టర్, అధికారులు

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని లక్ష్మణ్‌నాయక్ తండా, సేవాలాల్ తండా, పాశ్యానాయక్ తండా, పిల్లలజెగ్గుతండా, అక్కలదేవిగూడెం, బీమ్లాతండాలో మంగళవారం జేపీఎస్‌ల సర్వీస్ క్రమబద్ధీకరణలో భాగంగా విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా అటవీశాఖ అధికారి సతీష్, డీఎస్పీ నాగభూషణం, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ టి.గోపి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రజినిరెడ్డి, గ్రీష్మా, అశోక్, మధు, గౌతమి, మల్లయ్య, శ్రీకాంత్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మద్దిరాల : వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు విద్యుత్ వైర్లకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు, కుంటలు అలుగుపోస్తునందున చేపలు వేటకు వెళ్లొదని హెచ్చరించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉన్న వారు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గానీ, ప్రభుత్వ పాఠశాలలో గానీ, బంధువుల ఇళ్లలో గానీ తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సుదర్శన హోమం

భానుపురి : శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. మొదటగా శ్రీ సుదర్శన భగవానుడికి తిరుమంజన స్నపనం అభిషేకం చేశారు. పట్టు వస్త్రాలతో స్వామి వారిని అలంకరించి సుదర్శన శతనామార్చనలు నిర్వహించారు. తదనంతరం శ్రీ విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ఠ నిర్వహించి మూల మంత్ర హోమాలు చేపట్టారు. మహా పూర్ణాహుతి జరిపారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ఆండాళ్ గోష్టి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : దళిత బహుజన ఉద్యమకారుడు ఉ.సాంబశివరావు 3వ వర్ధంతిని పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తిరుమలగిరిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడారు. సాంబశివరావు తన జీవిత కాలమంతా కుల నిర్మూలనకు, సామాజిక అసమానతలు రూపు మాపడానికి కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత విప్లవ సంఘం మహిళా నాయకురాలు సుభద్ర, పత్తెపురం యాదగిరి, కందుకూరి సోమయ్య, కడెం లింగయ్య, సర్వర్, జేరిపోతుల యాదగిరి, జంపాల సోమన్న, కొత్తగట్టు యాదగిరి, మహేష్, వెంకన్న పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన వడ్డాణం ఉత్తరమ్మ(105) సోమవారం రాత్రి మృతి చెందింది. దీంతో మంగళవారం సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వడ్డాణం మనోహర్‌రావు, నాగార్జున, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, వడ్డాణం సత్యనారాయణ, వడ్డాణం రవీందర్, వడ్డాణం కిరణ్‌కుమార్, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ద్వారా వాగు దాటింపు

అర్వపల్లి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని తిమ్మాపురం–సంగెం రహదారిపై కోడూరు వద్ద వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి ప్రజలను వాగు దాటిస్తున్నారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఈరూట్లో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. రెండు రోజులుగా ఆర్టీసీ బస్సులను కూడా బంద్ చేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ వాగు వద్ద వంతెన నిర్మించి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రజలను వాగు దాటించేందుకు జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్

పప్పు దినుసుల సాగుపై అనాసక్తి

- వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా ఫలితం శూన్యం
- వరి, పత్తి పంటల సాగుకే మొగ్గు చూపుతున్న రైతులు



చిల్పకుంట్లలో సాగు చేసిన పెసర పంట

నూతనకల్ : పప్పు దినుసుల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నా రైతులు ఆసక్తి కనబర్చడంలేదు. దీంతో ప్రతి ఏటా పప్పు దినుసుల సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. బహిరంగ మార్కెట్‌లో గత ఏడాది కందులు, పెసళ్లకు సరైన మద్దతు ధర లేకపోవడంతో రైతులు పప్పు దినుసుల సాగు చేపట్టడం లేదు. దీనికి తోడు శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా గోదావరి జలాలు ప్రతి చెరువులోకి చేరడంతో రైతులు వరి సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. మెట్ట ప్రాంతాల్లో ఒకప్పుడు రైతులు పప్పు దినుసుల సాగు చేసేవారు. కానీ ప్రస్తుతం వరి, పత్తి, మిరప పంటల సాగులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. కంది, పెసర, మినప, శెనగ, బొబ్బర్ల పంటలను సాగు చేయడంలేదు.

ఏటా తగ్గుతున్న పప్పు దినుసుల సాగు విస్తీర్ణం

పప్పు దినుసుల సాగును ప్రోత్సహించడానికి అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ సాగు విస్తీర్ణం పెరగడం లేదు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 2021 ఖరీఫ్ సీజన్‌లో 586 ఎకరాల్లో పెసర, 1087 ఎకరాల్లో కంది పంటను సాగు చేయగా 2022 ఖరీఫ్‌లో 127 ఎకరాల్లో పెసర, 291 ఎకరాల్లో కందిని సాగు చేశారు. 2023లో 30ఎకరాల్లో పెసర, 119 ఎకరాల్లో మాత్రమే కంది పంటను సాగు చేశారు.

అవగాహన కల్పిస్తున్నాం



పప్పు దినుసుల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సబ్సిడీపై విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రభుత్వం పప్పు దినుసులకు కల్పిస్తున్న మద్దతు ధరలను గ్రామసభల ద్వారా రైతులకు వివరిస్తున్నాం. ఆరుతడి పంటల సాగుకు పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపినప్పటికీ పప్పు దినుసుల సాగు పట్ల రైతులు ఆసక్తి కనబర్చడం లేదు.

– మురళీబాబు, మండల వ్యవసాయ అధికారి

వీఆర్‌ఏల జీవితాల్లో వెలుగులు



అర్వపల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



నాగారంలో..

అర్వపల్లి : సీఎం కేసీఆర్ వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆ సంఘం మండల అధ్యక్షుడు చేడె అశోక్‌కుమార్, మండల ఉపాధ్యక్షురాలు పి.సంధ్యారాణి అన్నారు. వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో మంగళవారం అర్వపల్లిలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు నల్లమాద వీరేష్, నర్సింగ విజయ్, బి.కవిత, చింతల వీరయ్య, ఆర్.సందయ్య, పి.శ్రీనివాస్, ఎం.ఆనందం, ఎన్.సతీష్, ఎస్‌కే.సలీం పాష, ఎం.నవ్య, ఎస్‌కే.ఫరీదా, పి.పుల్లమ్మ, టి.సుభద్ర, కె.రాములమ్మ, ఎన్.శోభ, బి.సరిత, ఏ.శివ, ఎస్. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ వీఆర్‌ఏలు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు దాసరి రమేష్, అశోక్, సురేష్, శోభన్ బాబు, మహేశ్వరి, అనిత, సరిత, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న పాఠశాలల పరిశీలన



చివ్వెంల : మంగళితండాలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న డీఈఓ బి. అశోక్



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో శిథిలావస్థలో ఉన్న తరగతి గదికి తాళం వేస్తున్న ఎంఈఓ



నాగారంబంగ్లాలోని ప్రాథమిక పాఠశాలకు తాళం వేస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ

చివ్వెంల : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని బద్యాతండా, మంగళితండా గ్రామాల్లోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాధికారి బి.అశోక్ మంగళవారం పరిశీలించారు. గతంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బద్యాతండా పాఠశాల విద్యార్థులను పక్కన ఉన్న ఓ ఇంట్లో కూర్చోబెట్టారు. అదే విధంగా మంగళితండా విద్యార్థులను వాల్యతండా గ్రామంలోని పాఠశాలకు తరలించారు. త్వరలో సంబంధిత పాఠశాలలకు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టనున్నట్లు డీఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్‌రావు సర్పంచ్‌లు శిరీష్, భానోతు కాంతి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నాగారంబంగ్లా విజయనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల భవనం పై కప్పు పెచ్చులూడి, కురుస్తూ ప్రమాదకరంగా మారింది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎంఈఓ బి.బాలునాయక్ స్పందించారు. పాఠశాలకు తాళం వేసి, పక్కనే ఉన్న మండల విద్యావనరుల కేంద్రంలోకి మార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శోభరాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కె.బిందులత, ఉపాధ్యాయురాలు కమల, పంచాయతీ కార్యదర్శి శోభన్, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి

ఆత్మకూరు (ఎస్) : రాబోయే నాలుగు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నందున శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో తరగతులు నిర్వహించాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏనుబాముల ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న గదుల్లో క్లాసులు నిర్వహించవద్దని అన్నారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులకు తాళాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలపై కళాకారుల ప్రదర్శన

అర్వపల్లి : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరిత హారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో మంగళవారం ఉయ్యాలవాడలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండె ఈశ్వర్, వార్డు సభ్యుడు బోడ సైదులు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి, పల్స నిర్మల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిరా, ప్రియదర్శిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

వంతెనలు నిర్మించే వరకు ఆందోళనలు



కోడూరు వద్ద వాగులో నిరసన తెలుపుతున్న అన్నెపర్తి జ్ఞానసుందర్, ఆయా గ్రామాల ప్రజలు

అర్వపల్లి : తిమ్మాపురం–సంగెం రహదారిపై కొమ్మాల, కోడూరు, సంగెంలలో వాగుల వద్ద అధికారులు వంతెనలు నిర్మించే వరకు ఆందోళనలు చేపడుతామని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్‌నాయుడు హెచ్చరించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వర్షాలు పడిన ప్రతిసారి వాగులు పొంగి రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు.

వాగులపై వంతెనలు నిర్మించాలి

తిమ్మాపురం–సంగెం రహదారిపై కోడూరు, సంగెంలలో వాగులపై వెంటనే వంతెనలు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో కోడూరు, సంగెంల వద్ద వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. మంగళవారం కోడూరు వాగులో స్థానికులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ వంతెన నిర్మాణం చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు నిమ్మనగోటి సురేష్, సిద్ధి రాముయాదవ్, సతీష్‌యాదవ్ పాల్గొన్నారు.

సంగెం రోడ్డుపై వంతెన నిర్మించాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నుంచి సూర్యాపేటకు వెళ్లే సంగెం రోడ్డుపై వంతెనను నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించి, రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఆయనతో పాటు నిమ్మనగోటి సురేష్, సిద్ధిరాముయాదవ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

అంబేద్కర్‌ను అవమానపర్చిన వారిని శిక్షించాలి



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : అంబేద్కర్‌ను అవమానపర్చిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పొట్లపహాడ్ గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుడిద, మసి పూసి అవమానపర్చారని తెలిపారు. ఇలాంటి అవమానకర ఘటనలు జరగకుండా దుండగులను పట్టుకొని శిక్షించాలని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంబేద్కర్ విగ్రహాన్ని ఏఎస్ఐ వెంకటరత్నం, హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ రామినేని పుష్పావతి, ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మలు పరిశీలించారు. కార్యక్రమంలో నారాయణ హిమకర్‌రెడ్డి, గంగారపు సైదులు, నాగార్జున, మల్లికార్జున్, నెమ్మాది రాకేష్, సోమేశ్వర్, తరుణ్, చంటి, శంకర్, శరత్, షాజీ, ఆసిఫ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను శిక్షించాలి

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి మసి, బూడిద పూసిన అసాంఘిక శక్తులను వెంటనే పట్టుకొని వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని తెలంగాణ అణగారిన కులాల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రణపంగ సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దుండగులను పట్టుకొని శిక్షించని ఎడల అఖిలపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



చివ్వెంలలో సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



తిరుమలగిరిలో..



పెన్‌పహాడ్‌లో..



ఆత్మకూరులో..

చివ్వెంల : తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో సాగర్, క్రిష్ణ, రాంబాబు, శంకర్, సురేష్, ఉప్పలయ్య, ఈదయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన జీపీ కార్మికుల దీక్ష

తిరుమలగిరి : తమ డిమాండ్లు నెరవేర్చాలని జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం 20వ రోజుకు చేరింది. సమ్మెలో బక్కయ్య, నాగయ్య, రాజు, యాకయ్య, వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు అర్వపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వర్షంలో తడుస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదే నర్సయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ చేస్తున్న సమ్మెకు ఆయన వినూత్నంగా పాటలు పాడి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, వెంకన్న, నర్సయ్య, మట్టయ్య, రమణయ్య, ముత్తమ్మ, రవి, శ్రీను, పిచ్చయ్య, సైదులు, రవీందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో బండారు సైదులు, బొడ్డు పీటర్, మాతంగి నాగయ్య, నాయిని శ్రీశైలం, అశోక్, పవన్, శ్రీను, అంజయ్య, వెంకటేష్, లక్ష్మణ్, రమేష్, వెంకన్న, జలంధర్, ఎల్లయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



దురాజ్‌పల్లి : ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు



నూతనకల్‌లో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

దురాజ్‌పల్లి : మణిపూర్‌లో అల్లర్లకు బాధ్యత వహించి ప్రధాని నరేంద్రమోదీ రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, మేకల శ్రీనివాస్, ధూళిపాక ధనుంజయ నాయుడు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ శ్రీను, బత్తుల సోమయ్య, కూసు బాలకృష్ణ, పోలెపాక నగేష్, సామ వెంకట్‌రెడ్డి, పంతం వెంకన్న, గజ్జెల కృష్ణారెడ్డి, పోలెపాక శ్రీను, బొజ్జ ముత్తయ్య, నాగయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మణిపూర్‌లో గత 83 రోజులుగా మారణహోమం జరుగుతున్నా ఆ రాష్ట్ర సీఎం రాజీనామా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ నెమ్మాది లక్ష్మి, ప్రజాగాయకుడు బాదే నర్సయ్య, శ్రీనివాసు, వెంకన్న, నర్సయ్య, లింగయ్య ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

దురాజ్‌పల్లి : సమగ్ర శిక్షా అభియాన్‌లో 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడారు. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నా పే స్కేల్ అమలు చేయడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కమల, రవికుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జన పోస్టర్ల ఆవిష్కరణ


దురాజ్‌పల్లి : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 4న హైదరాబాద్‌లో నిర్వహించే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రజాపంథా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోగుల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యుడు వాజీద్, జీవన్, శ్రీకాంత్, గౌరమ్మ, లక్ష్మి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలి


సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు–మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. మంగళవారం ఇమాంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ పాముల ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి సునీల్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛతను పాటించాలి

మద్దిరాల : ప్రతి పాఠశాలలో స్వచ్ఛతను పాటించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్, ప్రధానోపాధ్యాయుడు రమేష్, సీఆర్పీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ గుర్వోజు రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : ఇమాంపేట ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి శిరీష



మద్దిరాల ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్

సమస్యల పరిష్కారంలో విఫలం

నూతనకల్ : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వం ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు అన్నారు. విద్యా, ఉపాధ్యాయ రంగాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నేరేళ్ల దేవరాజు, నూతనకల్ మండల ప్రధాన కార్యదర్శి సారగండ్ల సురేష్, భిక్షం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

నూతనకల్ : ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్య సాధన కోసం పాటుపడాలని హెచ్‌ఎం దామెర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2022–23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. గ్రామానికి చెందిన పులిపాటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సోదరుడు పులిపాటి దామోదర్ 9.5 జీపీఏ సాధించిన గౌషియాకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. సెకండ్ గ్రేడ్ సాధించిన సాత్విక, అభినయ్, శృతికి ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ పిట్టల కళమ్మ, పులిపాటి సాకేత్, మహమూద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్లయ్య మృతిపై విచారణ జరిపించాలి

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే అనుచరులు అమానుషంగా దాడి చేసి కొట్టడంతో అల్లయ్య మృతి చెందాడని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకుల అరాచకాలను అరికట్టాలంటే సబ్బండ వర్గాలు ఏకమై ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం ఫణిగిరి గ్రామంలో మృతుడు అల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ సమావేశంలో చామమూరి శ్రీనివాస్, దర్శనం కృష్ణమూర్తి, పంది నరేందర్, పాల్వాయి నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై గ్రామసభ

మద్దిరాల : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో డిసెంబర్ 2020 నుంచి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిటింగ్ బృందం సభ్యులు గ్రామాల్లో తనిఖీలు చేశారు. తనిఖీలో సేకరించిన వివరాలపై మంగళవారం మండల కేంద్రంలో తనిఖీ బృందం సభ్యులు గ్రామ సభను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉమ, సర్పంచ్ కోమలి, టిఏ, అంగన్‌వాడీ టీచర్లు, తనిఖీ బృందం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.